


వివరాలు మెయిన్‌లో

యూనివర్సిటీకి భూములిచ్చేది లేదు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 24 ఆగస్టు , 2025 | పేజీలు : 06

## సురవరం సుధాకర్‌రెడ్డి మరణం

# నల్ల(ఎ(ర)గొండకు తీరని లోటు

### నల్లగొండ ప్రజా ఉద్యమంలో సుధాకర్ రెడ్డి కీలక పాత్ర
### మునుగోడు లో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్
### దేవరకొండలో యురేనియం వ్యతిరేకంగా పోరాటం
### సాగు, తాగునీరు కోసం పాదయాత్ర



**ప్రజా పక్షం/నల్లగొండ :** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం జిల్లాకు తీరని లోటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో 1998లో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న తరుణంలోనే నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి తొలిసారి గెలుపొందా. అయితే 13 నెలలకే పార్లమెంటు రద్దు అయ్యింది. ప్రజా సమస్యలపై అనుకున్న స్థాయిలో పనిచేయలేకపోయారు. 2004 ఎన్నికల్లో రెండో సారి నల్లగొండ నుంచి ఎన్నికయ్యా. పార్లమెంటు వేదికగా అనేక అంశాలపై చర్చించే అవకాశం దక్కింది. లేబర్ స్టాండిరగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరు లేక ఫ్లోరైడ్ తో బాధపడుతున్న ప్రజలకు సాగు,తాగునీరు అందించాలని వందల కిలోమీటర్లు సిపిఐ కార్యకర్తలు,రైతులు,ప్రజలతో కలిసి పాదయాత్ర లో ముందు నడిచారు.మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ గుట్టలలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుండగా ఎంపిగా సురవరం సుధాకర్ రెడ్డి దానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి తిప్పి కొట్టడం జరిగింది. అదే సమయంలో దేవరకొండ ప్రాంతంలో యురేనియం తీయడం కోసం ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఆయన వ్యతిరేకించిన విషయం జిల్లా ప్రజలకు తెలిసిందే ఆయన చేసిన ప్రజా ఉద్యమాలు నేటికీ జిల్లా ప్రజలకు గుర్తిండి పోయేలా ఉన్నాయని పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు సామాన్య ప్రజలు అధికారులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు.

**సురవరం మృతి తెలంగాణకు తీరని లోటు :గుత్తా**

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి ప ట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు.విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకొని జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం అని వివరించారు. తెలంగాణకు చెందిన సురవరం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేయడం మనకు గర్వకారణమన్నారు.

రెండు సార్లు నల్లగొండ ఎంపీగా పని చేసిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల పక్షపతిగా పేదల అభ్యున్నతి కోసం పని చేసారని , ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన

**గొప్ప నాయకుడు సురవరం: మంత్రి కోమటిరెడ్డి**

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు, సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప ట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రీయాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారని అన్నారు. నిబద్ధతగల నాయకునిగా దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు వారినీ కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**పదవులకు వన్నెతెచ్చిన కమ్యూనిస్టు యోధుడు సురవరం :మాజీ ఎమ్మెల్యే కంచర్ల**

కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఇక లేరా అని నల్లగొం డ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం తన ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఆశా జ్యోతిగా చరిత్రలో నిలిచి పోయారని అన్నారు.సిపిఐ కి 2సార్లు జాతీయ కార్యదర్శిగా, రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా పనిచేసి ఆ పదవులకు వన్నె తెచ్చిన కమ్యూనిస్టు యోధుడని గుర్తు చేసుకున్నారు.

**ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు:సిపిఐ(ఎం)**

ఉత్తమ పార్లమెంటేరియన్, నల్లగొండ పార్లమెంట్ మాజీ సభ్యులు, సిపిఐ అఖిల భారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సిపిఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికరి మల్లేష్, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, చినపాక లక్ష్మీనారాయణ, వీరపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో, నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగునీటి సమస్యపై అనేక ఉద్యమాలు, విద్యుత్ పోరాటంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన మరణం సిపిఐ తో పాటు ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని, ఆయనకు మరో సారి విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సిపిఐకి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని చెప్పారు.

## డిజె నిర్వాహకుల బైండోవర్

**ప్రజాపక్షం/ చింతపల్లి :** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో 11 మంది డిజె సౌండ్ నిర్వహకులను తసీల్దార్ రమాకాంత్ శర్మ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు స్థానిక ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. సిఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో డిజె సౌండ్ నిర్వాహకులతో, శాంతి కమిటీతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గణేష్ ఉత్సవాలలో, పెండ్లిలలో ,ర్యాలీలలో, బహిరంగ ప్రదేశాలలో, తదితర ఉత్సవాలలో డిజె సిస్టం నిషేదమన్నారు. ఎవరైన నిబంధనలను ఉల్లఘించి శాంతి భద్రతలకు విఘూతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామ్మూర్తి హెచ్చరించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో భజనలతో, కోలటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవాలన్నారు.

## జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా సమీర్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడకు చెందిన మొహమ్మద్ అబ్దుల్ సమీర్ భారతదేశ రక్షణ దళాల్లో 17 సంవత్సరాలు విశేష సేవలు అందించి పదవి విరమణ పొందారు. శనివారం నిర్వహించిన నల్లగొండ జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలను, వారి కుటుంబాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అందరికి చేరేలా కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లాకు చెందిన మాజీ సైనికులు సమీర్‌ను ఘనంగా సన్మానించారు.





## క్రీడల అభివృద్ధికి పెద్దపీట

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటి ఏర్పాటుకు సిఎం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలస్థాయి క్రీడల పోటీలు, ఎంపికలు



**ప్రజాపక్షం/మోతె:** ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఎంపికలు చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి గోపాల్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 అండర్17 బాల బాలికలకు క్రీడా పోటీలు ఎంపికలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు వారి ఫోన్ ఆదార్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరీ రేణుక, పిఈటిలు కోటి, నాగేశ్వరరావు, మల్లీశ్వరి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరం

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్ష సూర్యాపేట జిల్లా, అలీంకో కాన్పూర్ వారి సహకారంతో 1 నుండి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ చిన్నారులకు అవసరమయ్యే ఉపకరణాల నిర్దార్ణ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంశెట్టి రాంబాబు అన్నారు. శనివారం కోదాడలో బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల నుండి 160 ప్రత్యేక అవసరాల గల పిల్లలు, తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు, వారికి అవసరమయ్యే ఉపకరణాలు నమోదు చేసుకుని అర్హులందరికి అందిస్తామని అన్నారు. అందుబాటులో లేని దివ్యాంగులు సోమవారం సూర్యాపేటలో జరిగే శిబిరంలో హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్, అలీంకో బృందం, ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వయోవృద్ధులు చట్టాలు ఉపయోగించుకోవాలి



**ప్రజాపక్షం/కోదాడ:** వయోవృద్ధులు చట్టాలు ఉపయోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. శనివారం వయోవృద్ధుల దినోత్సవంను పురష్కరించుకుని పెన్షనర్స్ భవనంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు (సినియర్ సిటిజన్) తమకు ఉన్న హక్కులు, చట్టాలు తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. సమాజంలో మానవతా విలువలు తగ్గి, ఆర్థిక సంబంధాలు ప్రధానంగా మారాయన్నారు. ఆస్తులు పంపకాలు, ఇతర ఆర్థిక పరమైన విషయాల్లో సమస్యలు వస్తున్నాయని, వయోవృద్ధులుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని అప్పుడు ట్రిబ్యూనల్, కోర్టులను అశ్రయించి న్యాయం పొందాలన్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు. ఆదాయ పన్ను, బ్యాంకులలో రాయితీలు, ఆర్టీసీ, రైల్వే, ఇతర ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్టేట్ సిహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య, నాయకులు బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, గడ్డం నర్సయ్య, న్యాయవాదులు గట్ల నర్సింహరావు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు




**ప్రజాపక్షం/చివ్వెంల:** నేరాలకు పాల్పడితే ఎంతటి వారిపైనైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శనివారం ఆయన డిఎస్‌పి ప్రసన్నకుమార్, రూరల్ సిఐ రాజశేఖర్‌తో కలిసి పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైఫరిత్యాల సమయంలో కేసుల పురోగతి స్టేషన్‌లోని పోలీస్‌లను అడిగి తెలుసుకున్నారు. వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మహిళల భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టంగా పనిచేయాలన్నారు. విధుల నిర్వహణ పట్ల ప్రతి పోలీస్ బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. మండల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ హరిబాబు, డిసిఆర్‌బి ఎస్‌ఐ యాకుబ్, ఎఎస్‌ఐ అంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

## రుద్రవెల్లి-పోచంపల్లి మధ్య మూసీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ధర్నా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణానికి, వెళ్లడానికి ఉన్న ప్రధాన రహదారిలో రుద్రవెల్లి వద్ద మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు గత కొన్నేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయనీ వెంటనే నిలిచిపోయిన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతూ శనివారం బ్రిడ్జి వద్ద బిజెపి నాయకులు ధర్నా చేశారు. అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని వివిధ గ్రామ ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వర్షాకాలంలో వాగు ఉధృతి కారణంగా రాకపోకలు పూర్తిగా బంద్ అవుతున్నాయని, ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, పల్లకాడి బసవయ్య, మండల ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్, బీజేవైఎం అధ్యక్షులు శ్రీకాంత్, చంద్రవాస్, జిల్లా సీనియర్ నాయకులు ఎన్నం శివ, సూరికంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ, మేకల చొక్కా రెడ్డి, గోదాసు లింగస్వామి, గంజి బసవలింగం, చెరుకు వెంకటేష్ పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌రెడ్డికి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** పంతంగి గ్రామానికి చెందిన శాగ చంద్రశేఖర్ రెడ్డి బిజెపి పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని బిజెపి పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన శాగ చంద్రశేఖర్ రెడ్డి శాలువతో పూలమాలలతో సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మాదిగ జర్నలిస్టు పోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉదరి శ్యాంసుందర్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, తాళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంటి గణేష్, పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్ పాల్గొన్నారు.



## గిరిజన హక్కుల రక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** గిరిజిన సమాజం అభివృద్ధి కోసం రాజ్యంగం కల్పించిన ప్రత్యేక నిబంధనలు అడవి హక్కుల చట్టం 2006,ఎస్/ఎస్‌టి అఘాయిత్యాల నివారణ చట్టం1989, పిఇస్‌ఎ చట్టం 1996 వంటి చట్టాల ప్రాముఖ్యతపై సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్‌కౌసర్ అన్నారు. శనివారం పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రజల న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు గిరిజనులకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టపరమైన సలహా,సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రీవాణి, న్యాయవాదులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** విద్యార్థి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గమనించిన తోటి విద్యార్థులు శనివారం కళాశాలలో విద్యార్థికి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు తమ తోటి విద్యార్థిని తండ్రి ఆరోగ్యం క్షిణించి, కనీసం వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం అందించి మిత్రమా సంతోషంలోనే కాదు బాధలో కూడా మేమున్నాము అని నిరుపించుకున్నారు స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థులు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు వేణు, పులి అచ్యుతరామ శర్మ, ఎస్ఎస్‌రెడ్డి, సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, అధ్యాపకులు మల్లేష్, ధనుంజనచారి, వెంకటరెడ్డి, సునీల్, నాగ్య, విజయ్, చంద్ర,సాయికుమార్, నాగరాజు, శిరన్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్వర్ణకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో శనివారం స్వర్ణకార సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి, ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ చారి పాల్గొన్నారు. వీరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజుపేట రాజు, ప్రధాన కార్యదర్శిగా శివకోటి సత్యనారాయణ, ఉఫాధ్యక్షులుగా ఉల్లి వెంకటాచారి, సహాయ కార్యదర్శిగా మారోజు శ్రీనివాసాచారి, కోశాధికారిగా చిట్లోజు లక్ష్మణాచారి ఎన్నికయ్యారు. స్వర్ణకారసంఘం సభ్యులు పాల్గొన్నారు.





## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్తానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెల్లబోయిన రాములమ్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారుకు అందచేసి మాట్లాడారు. ఇప్పటికే నియోజకవరగంలో వందలాది పేదలకు సీఎంఆర్ఎఫ్ అందచేయడం జరిగిందని అన్నారు. సీఎంఆర్ఎఫ్‌ను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, తిప్పన రవీందర్‌రెడ్డి, మంద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు యూనిట్ గ్రాంట్ పత్రాలు అందజేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక సమైక్య కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్వయం ఉపాది కల్పనపై అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమాన్ని శనివారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిశర్మ దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిషరీ గ్రాంట్ పత్రాలను అందచేసి మాట్లాడారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాది కల్పన కోసం నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాన్ని తాము చేసుకునే విధంగా దోహదపడుతుందన్నారు. దివ్యాంగుల స్వయం ఉపాది కల్పన కోసం ఫౌండేషన్ మండలాన్ని యూనిట్‌గా తీసుకోని వివిధ గ్రామాల నుంచి అర్హులైన 16 మంది దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసి వారు వ్యాపారాలు చేసుకుంటూ



అభివృద్ధి చెందడానికి ఒక్కొక్క అభ్యర్థికి రూ.25వేల విలువ చేసే కుట్టుమిషన్లు, పిండి మిల్లులు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పీఎన్.శ్రీనివాస్, డీపీఎం రామలింగయ్య, సీడీపీవో మమత, ఏపీఎం దిలీప్‌కుమార్, సాయితేజ, ఓంప్రకాశ్, మహేష్, మణికంఠ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటయోధుడు ప్రసాద్



**ప్రజాపక్షం/కోదాడ:** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన గొప్ప పోరాటయోధుడు, అజాతశత్రువు కామ్రెడ్ కుక్కడపు ప్రసాద్ అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన కుక్కడపు ప్రసాద్ 5వ వర్ధంతి సభకు హాజరై మాట్లాడారు. కోదాడ పట్టణాభివృద్ధితో పాటు కార్మిక, కర్షక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. సిపిఎం నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వట్టెపు సైదులు, షేక్ సైదా పాల్గొన్నారు

## నేత్రదానం మరో ఇద్దరికి కంటిచూపు



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని సవర్కర్ నగర్ ప్రాంతానికి చెందిన తాండ్ర యాదగిరి శుక్రవారం రాత్రి హఠాత్ మరణం చెందారు.యాదగిరి నేత్రం ద్వారా కార్నియా అను కంటి పొరలను సేకరించారు. ఈ సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్, మేనేజర్ లయన్ డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ మనదేశంలో 13 లక్షల మంది కార్నియా అంధత్వం తో బాధపడుతున్నారని ప్రతీ సంవత్సరం కేవలం 50,000 కార్నియాలను సేకరించ కలుగుతున్నామని తెలిపారు.వీరందరికీ కంటి చూపు రావాలంటే మరణానంతర నేత్రదానాలను వీలైనంత ఎక్కువగా చేయించాలని ఈ సంకల్పంతో ఎంతో ఖర్చుతో, ఎంతో శ్రమతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐ డొనేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 340 మంది కార్నియా అంధులకు కంటిచూపును అందించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ అనూష, ఏచూరి శైలజ, కోట సరిత, డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రవీణ్, టెక్నీషియన్ బచ్చలకూర జాని, చంద్రశేఖర్ చిరునోముల తదితరులు ఉన్నారు.

## నేడు మండలంలో ఎంపి, ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యలు ప్రారంభించనున్నారు. అనంతరం మండల పరిధిలోని వెల్మజాల గ్రామానికి చెందిన జేరిపోతుల అబ్బాసాయన్న ప్రథమ వర్ధంతి సభ, పాటల నివాళి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి తెలిపారు. పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ఎంపి, ఎంఎల్‌ఏ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## మాలాన్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎండి. ఖలీల్ తల్లి ఎండి. మాలాన్ ఇటీవల కాలికి సర్జరీ జరగడంతో శనివారం ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ ఖలీల్ నివాసానికి వెళ్లి మాలాన్‌ను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి మందటి రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్, రామల్లు, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, బిక్షం, కిష్టయ్య లు ఉన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన ‘ఈశా’ గ్రామోత్సవం వేడుకలు

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని గెలుపు, ఓటములను సమానంగా భావించాలని అడిషనల్ ఎస్‌పి జి రమేష్ సూచించారు. శనివారం పట్టణంలోని మేకల అభినవ్ ఔట్డోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన 17వ ఈశా గ్రామోత్సవం వేడుకలకు ఆయన ఎస్‌పి ముఖ్యఅతిథిగా హాజరై ఈశా ఫౌండేషన్ వారు నిర్వహించిన క్రీడ పోటీలను ప్రారంభించారు .ఈ క్రీడా పోటిల్లో పురుషుల వాలీబాల్‌లో 15 జట్లు, మహిళల త్రోబాల్‌లో 10 జట్లు పాల్గొన్నాయి. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు జిల్లా, డివిజనల్, రాష్ట్ర స్థాయిలో 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయని ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం ఉంటుందని తెలిపారు. ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుందని విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు వాలీబాల్ పురుషుల



జట్టుకు రూ. 5 లక్షలు, త్రోబాల్మ,హిళల జట్టుకు రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ కె సతీష్,కేబినెట్ సెక్రెటరీ రామకృష్ణ ,ఎస్‌జిఎఫ్. సెక్రెటరీ విమల,టీజీపి ఈడి,పిఈటి సెక్రెటరీ కవిత , పిఈటీ,ఏటియస్, సెక్రెటరీ శ్రీనివాస్, సెక్రటరీ వెంకట్ రామ్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** నాణ్యమైన వైద్య సేవలు అందించటంలో కేర్ హాస్పిటల్ వారిది ప్రత్యేక స్థానమని ప్రముఖ కార్డియాలజిస్ట్, కేర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నవీన్ కుమార్ అన్నారు. కేర్ ఆసుపత్రి, మలక్ పెట్ బ్రాంచి వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని భారత ఆహార సం స్థ కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ కార్డియాలజీ, గైనకాలజీ వంటి ప్రత్యేక వైద్య సేవలతో కేర్ ఆసుపత్రి వారు అనేక మంది రోగులకు మెరుగైన వైద్యాన్ని అందచేస్తున్నారని, భారత ఆహార సంస్థ వంటి అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ క్వార్యాలయాలు తమ ఆసుపత్రి తో ఎంపానెల్ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ సుష్మ, మార్కెటింగ్ టీమ్ ఉద్యోగి నగేష్, సంస్థ ఉద్యోగులు బిల్లా శ్రీనివాస రావు, కేకే షా, ఆదిమళ్ల శంకర్,నిర్వహకులు సతీష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అవితీని అధికారులు ఏసీబీకీ పట్టుబడితే శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్‌యాదవ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లంచం అనేది పెనుభూతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడితే వారి మీద నామమాత్రపు చర్యలు తీసుకోని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటున్నారని, దీంతో విపరీతమైన అవినీతి పెరిగిపోయిందని, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వలేక సామాన్య, పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అవినీతికి అడ్డుకట్ట వేయాలన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కట్టనబోయిన శ్రీనివాస్‌యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ నరేందర్‌కు తపస్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనీఫెస్టోలో ప్రకటించిన విధంగా సెప్టెంబర్ 01 2004 తర్వాత నియామకమైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేజిబివి, ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో తపస్ కొండమల్లేపల్లి మండల శాఖ అధ్యక్షుడు కొమిరే సైదులు, కార్యదర్శి బద్దెల అంజయ్య, బొమ్ము రవి, మందడి శ్రీకాంత్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/చండూరుః** కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండి కుటుంబ పెద్దను కోల్పోయిన వారు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరుకు మండల తహసీర్ధార్ కార్యాలయంలో నేరుగా వచ్చి దరఖాస్తూ చేసుకోవాలని చండూరు మండల తహసీల్ధార్ చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటలో తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నుండి 59 సంవత్సరాల మద్య కుటుంబ పెద్ద మరణించి ఉండి కుటుంబాన్ని పోషించే బాధిత మహిళ కు ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్ధిక సహాయంను అందిస్తారు. చనిపోయిన కుటుంబ పెద్ద 12 ఏప్రిల్ 2017 తర్వాత చనిపోయి ఉండాలి. వారి కుటుంబ సంవత్సర ఆదాయం 60వేల లోపు ఉండాలి. పై అర్హతలు ఉన్న బాధిత కుటుంబాలు కుటుంబ పెద్ద మరణ ధృవీకరణ పత్రం తో పాటు దరఖాస్తు దారు బ్యాంక్ అక్కౌంట్ , ఆదార్ కార్డు, రేషన్ కార్డు జీరాక్స్ కాఫీలను జతచేసి నేరుగా మండల తహసీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తును అందజేయాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోఅన్నదాన వితరణ

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గుండా భవాని రమేష్ బాబు వారి కుటుంబ సభ్యుల సహకారంతో శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు అమావాస్య అన్నదాన వితరణచేశారు. ఈ సందర్భంగా గుండా రమేష్ బాబు గత మూడు సంవత్సరాల నుండి ప్రతి నెల అమావాస్య రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేయడం పట్ల వాసవి క్లబ్ సభ్యులు రమేష్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధికారులు, ఐఇసి, ఐపిసి, వాయిస్ గవర్నర్స్ క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్, డిపిఓ ఆర్ సి, ఆర్ ఎస్ ,ఆర్ ఇ సి, జెడ్ సి ల తోపాటు నల్లగొండలోని అన్ని క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# నింగికెగిసిన అరుణ తార 'సురవరం'



**ప్రజాపక్షం/యాదాద్రి** : సీపీఐ అగ్రనేత నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేర్ హాస్పిటల్‌కి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం:** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి అన్నారు. శనివారం చింతలపాలెం మండల కేంద్రం లోని సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చింతిరాల రవి, గంధం మంగయ్య, చిత్తలూరి వీరబాబు, గోనే అంకయ్య, భీమిశెట్టి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ బాషా, షేక్ జియాలుద్దీన్, భీమిశెట్టి పద్మ, లక్ష్మి, మంగమ్మ, గంగమ్మ, తాళ్లూరి శ్రీనివాసరావు, తాళ్లూరి సత్యం, చిలక ఏసు, గురవయ్య, సైదులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : ఈ సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సిపిఐ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, వీరమల్ల యాదయ్య, అక్బర్ అలీ, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, సతీష్, పట్టణ కార్యదర్శి మల్లారెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : సిపిఐ ఆత్మకూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్, సహాయ కార్యదర్శులు బత్తిని నరేష్, మహ్మద్ నయీమ్, సిపిఐ ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, మండల నాయకులు యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, రాములు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండ లం సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పట్ల పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మామిడి నర్సయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సీపీఐ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఎర్ర రమేష్, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమళ్ల ముత్తయ్య, భగవంత, గంగాపురం వెంకటయ్య, ఉట్కూరి కృష్ణ, రామచంద్రం, శివరాత్రి సమ్మయ్య, పెండెం రవీందర్, జగన్నాథం, మల్లేష్, పల్లే మల్లేష్, ఏనూతల రమేష్, కళ్లెం యాదగిరి, శివరాజ్, నర్సింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నాంపల్లి:** సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ పార్టీ నాయకులు శనివారం నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నేతల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుడిగపాక జగన్, మండల కార్యవర్గ సభ్యులు కోరి సత్తయ్య, నేరెళ్ల సైదయ్య, మొగుడాల సైదమ్మ, గిరి స్వామి, కోర అంజయ్య, అబ్బన బోయినవెంకటయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు**: మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రనేత మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు కందుకూరి వెంకన్న, సోలిపురం నాగిరెడ్డి, చెడే నాగేష్, చేడే సుందరయ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు రేఖల హేమలత, నాయకులు యానాల లింగారెడ్డి, చేడే నరసింహ, జిల్లా సైదులు, సంతోష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహ, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రహమాన్‌పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు**: సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం అన్నారు. శుక్రవారం రాత్రి సురవరం సుధాకర్ రెడ్డి మృతిచెందగా సిపిఐ మునుగోడు సమితి ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి చాపల శ్రీను, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య, మందుల పాండు, దయాకర్ వనం. వెంకన్న,ఈదులకంటి కైలాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరనిలోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సిపిఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ ప్రజా భవన్‌లో సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి కనకాచారి, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, శైలేష్, విజేందర్‌రెడ్డి, మంజుల, కార్యవర్గ సభ్యులు రవీంద్రశర్మ, కేశవులు, శ్రీనయ్య, హుస్సేన్, వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, తౌవక్లాపూర్ కార్యదర్శి చక్రి, సాగర్, ఏఐవైఎఫ్‌మండల కార్యదర్శి మహేష్ ఉన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** సిపిఐ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు మేధావి ఎర్రజెండా ముద్దు బిడ్డ, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సిపిఐ పార్టీకి, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు.





## ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం)** ః మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్ (ప్రభుత్వ పాలనా శాస్త్రం), జెట్ట రవీందర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)లు పిహెచ్‌డి పట్టా పొందిన సందర్భంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఇరువురిని శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, యువజన మండలి సభ్యులు దీగోజు శ్రీను, సాధు కార్తీక్, కోరే మహేష్, పంజాల వివేకానంద, పంజాల రాజు, లోడి మహేష్, ఎండీ యూనుస్, లోడి ప్రదీప్, కోరే ప్రశాంత్, ప్రమోద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ జర్నలిస్టుకూ హెల్త్‌కార్డు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏటెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్‌లు ఇవ్వాలని, రైల్వే పాస్‌లలో రాయితీని కొనసాగించాలనానరు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, గౌరవ సలహాదారులు బైరబోయిన రమేష్, బూరుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లవణం చెన్నకేశవ్, కోశాదికారి శివరాత్రి రమేష్, ఉపాధ్యక్షుడు ఎండి.నజీమ్, నోముల శంకర్, సహాయ కార్యదర్శులు కె.వీ.సుధాకర్‌రాజు, దేవిరెడ్డి సత్తిరెడ్డి, ఆర్గనైజర్ కైరంకొండ సంతోష్, కార్యవర్గ సభ్యులు ఎండి.ఇర్ఫాన్, వీరమల్ల రమేష్, తలారి గణేష్, జంగిలి కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి అధ్యక్షతన మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. ఈ సమావేశంలో జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.మస్జీద్, ప్యానల్ లాయర్ డేవిడ్, అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జ్యోతి, సీఐ డి.నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు .కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా బీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువ పత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు మాట్లాడారు .



## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/దేవరకొండ:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై సమీక్ష నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద దారిద్ర్యరేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి రూ. 20వేల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాల లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన, జనశ్రీ భీమా యోజన కింద లబ్ది పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఆర్డీవో రమణారెడ్డి, మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, ఎంపిడివోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



## ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. శనివారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. ఆర్గనైజనర్లు మండపాల వద్ద రాత్రి పది గంటల తరువాత సౌండ్ సిస్టం పెట్టకూడదని, ఫైర్‌ప్రికాషన్స్ తీసుకోవాలని, వాటర్ ఉంచుకోవాలని, విగ్రహ నిమజ్జన రూట్, ప్లేస్ ముందుగా తెలియచేయాలని, ఏమైనా అభ్యంతర పాటలు పెట్టకూడదని, లడ్డూ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసుల సూచనలు పాటించాలని లేనట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బంజారాల సాంప్రదాయ పండుగ ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ డి దుర్గాప్రసాద్,ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్ అని కొనియాడారు. మానవాళి ప్రకృతితో మమేకమై జీవించడం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ శ్రావణమాసంలో మొలకలు వృద్ధికి సూచిగా జరుపుతారన్నారు. తొమ్మిది రోజులపాటు సాగే ఉత్సవాల్లో బాలికలు గోధుమ నారు తొమ్మిది రోజులపాటు పెంచి పూజలు చేయడం సాంప్రదాయం. తీజ్ ప్రధానంగా శ్రావణ మాసంలో పెళ్లి కాని ఆడపిల్లలు మరియు వివాహిత మహిళలు జరుపుకునే పండుగ. సాంప్రదాయ పూజ కార్యక్రమాల అనంతరం అతిధులు మొక్క లు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి సెల్ డైరెక్టర్ డాక్టర్ మద్దిలేటి, ఐక్యూఎస్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, డాక్టర్ కె ప్రేమ్సాగర్, డాక్టర్ రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం




**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను శనివారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేము వీరేశంలు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట్‌రాజిరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ జమీరొద్దిన్, మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, రేహాన్, వనం చంద్రశేఖర్, మాదూరి జ్యోతి, బత్తుల కృష్ణ, పూస బాలనర్సింహా, నాయకులు గుత్తా నర్సిరెడ్డి, గోదాస్ పృద్వీ, ఎండి.నాజర్, కోట సుధాకర్, జెల్లా వెంకటేశం పాల్గొన్నారు.

## ఉత్సవాల నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/హాలియా:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని పర్యావరణ రహిత నిబంధనలు పాటించాలని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకొని శనివారం హాలియా పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ అధ్యక్షతన మండల, పట్టణ శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండప నిర్వహకులు విధిగా అనుమతి తీసుకోవాలని శబ్ద కాలుష్యం కలిగించే డీజే లను ఏర్పాటు చేయకూడదని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభాయాత్రలు చేపట్టాలని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖతో సమన్వయం కలిగి ఉండాలని ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గణేష్ మండప ఏర్పాటులో విద్యుత్ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని హితవు పలికారు. సమావేశంలో శాంతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** గత సంవత్సరంనర కాలంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సరం చేస్తూ పరిపాలన గాలికి వదిలేయడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటుబడుతుందని తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి అభివృద్ధి జరిగే విదంగా చూడాలని సిపిఎం మోటకొండూర్ మండల కార్యదర్శి కోల్లూరి అంజనేయులు డిమాండ్ చేశారు. ఆయన శనివారం సిపిఎం కార్యకర్తలతో కలిసి మండలంలోని ఆరేగూడెంలో పర్యటించి పలు సమస్యలు పరిష్కరించాలని అదికారులను కోరారు. కరెంటు స్తంభాలు వేసి 7,8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, వీదులలో చీకటి ఉండడంతో రెండు మూడుసార్లు దొంగలు సంచరించరించడం జరిగిందని, ప్రజలు దోంగల భయంతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఆరెగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరు రమేష్, నగేష్, శ్రీహరి, నాగరాజు, కాలనీవాసులు కొల్లూరు మహేందర్, పల్లె అంజమ్మ, ఎట్టమ్మ, లక్ష్మి , యాదమ్మ, చందు, సుప్రియ పాల్గొన్నారు.

## స్వామివారి సన్నిధిలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ గోవిందమంబ సమేత జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి సన్నిధిలో ప్రతినెల పౌర్ణమి అమావాస్య రోజులలో నెలకు రెండు రోజులు స్వామివారి మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం అమావాస్య రోజును పురస్కరించుకొని స్వాములవారికి,అమ్మవారికి దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంత చార్యులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు తదుపరి స్వామివారి మహా అన్నప్రసాదం కార్య నిర్వాహకులు సత్యం పౌండేషన్ కుటుంబ సభ్యులు గడగోజు యాదమ్మ, మహా అన్నప్రసాదం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో పెందోట సోమయ్య,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య,అన్నప్రసాదం కార్య నిర్వాహకులు గడగోజు సత్యనారాయణ చారి,భక్తులు స్వామివారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన దేశ్‌ముఖ్ జన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి అంత్యక్రియలు

**ప్రజాపక్షం/నూతనకల్:** మండల పరిధిలోని ఎర్రపహడ్ గ్రామంలో జన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, నియోజకవర్గ, మండల, గ్రామ ప్రజల నడుమ తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. శ్యాంసుందర్‌రెడ్డిని చివరిసారిగా చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి తన సోదరి విజయరెడ్డిని చూసి రోధించారు. అంత్యక్రియల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఇల్లందు శాసన సభ్యులు కోరంకనకయ్య, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు కొప్పుల వేణారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షలుచెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నారెడి వివేక్ రెడ్డి, అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## డబుల్ రోడ్డు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :**వంగపల్లి నుండి వయా మోటకొండూర్ మీదుగా ఖప్రాయిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మోటకొండూర్ బిజేపి మండల అధ్యక్షులు యెల్లంల శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ నాగదివ్యకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పిసరి తిరుమలరెడ్డి, తండ కృష్ణ, చిర్రరవీందర్, గాజుల బాలరాజు, అనంతల పాండు రంగారెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, మల్గ అశోక్, దాసం నాగరాజు, రేగు మల్లేష్, గాజుల ప్రవీణ్, మహేష్, హరికృష్ణ, నాగరాజు, నరసింహ, మణికుమార్, శ్రీను, కృష్ణ, క్రాంతి కుమార్, మల్లికార్జున్, పరశురాములు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.